www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -15 మంగళవారం 15 ఏప్రిల్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## నేటి తో ముగియనున్న

**రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు...**

**జూన్ 2 నుంచి యువ వికాసం పథకం**

**ప్రారంభానికి సన్నాహాలు....**




హైదరాబాద్: ఏప్రిల్ 14ప్రజావినికిడి:
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించినా 'రాజీవ్ యువ వికాసం' పథకానికి దరఖాస్తు గడువు నేటి తో ముగియనుంధి ఈ మేరకు ఈ పథకానికి ఇప్పటి వరకు దాదాపు 14 లక్షల 20 వేల మంది దరఖాస్తులు చేసుకున్నట్లు సమాచారం. వెబ్ సైట్ లో సాంకేతిక సమస్యలతో దరఖాస్తు దారులు ఇబ్బంది పడుతున్నారు ఈ నేపథ్యంలో మరిన్ని రోజులు గడువు పొడిగించాలని రాష్ట్ర ప్రజలు కోరుతున్నారు ఇప్పటి వరకు మీ సేవ కేంద్రాల ద్వారా రెవెన్యూ కార్యాలయాలకు 16 లక్షలకు పైగా కుల.ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు అర్జీలు వచ్చాయి

మిగతా 2లో



# భూ వివాదాలకు చెల్లు

- భూ వివాదాలు లేని తెలంగాణే మా లక్ష్యం
- గత సర్కార్ రెవెన్యూ సిబ్బందిని దొంగలుగా చూపింది
- చట్టాల్ని చుట్టంగా మార్చి వేల ఎకరాలు కొల్లగొట్టారు
- రైతులు అన్నం పెట్టి, గౌరవించేలా సమస్యల్ని తీర్చండి
- రెవెన్యూ సిబ్బందికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు
- నా జన్మ ధన్యమైంది: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్: ఏప్రిల్ 14ప్రజావినికిడి:
తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రెవెన్యూ చట్టాలను మార్చారని, ధరణి పీడకలగా మారిందని, అందుకే, రైతుల సమస్యలు పరిష్కరించే చుట్టంలా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని, తర్వాత ప్రతి జిల్లాలోని ఒక మండలంలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని తెలిపారు.

మిగతా 2లో

## మెహుల్ ఛోక్సీ బెల్జియంలో అరెస్టు



- సిబిఐ, ఇడి విజ్ఞప్తి మేరకు అదుపులోకి తీసుకున్న అక్కడిపోలీసులు
- రూ.13,850 కోట్ల మేర పంజాబ్ నేషనల్‌బ్యాంక్‌ను మోసం చేసి విదేశాలకు పారిపోయిన ఛోక్సీ
- స్విట్జర్లాండ్‌కు పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా అరెస్టు

## అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనకు

# మళ్లీ వెలుగులు

**ఎస్సీల ఆదాయం పెంచేదిశగా ప్రత్యేక చర్యలుదళితుడిని స్పీకర్ చేసిన ఘనత మాదే**

**అమరావతికి ప్రతిష్టాత్మక వర్సిటీల రాక రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం**

**పొన్నెకల్లులో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు**





**గుంటూరు**, ఏప్రిల్ 14ప్రజావినికిడి:
అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విదేశీ విద్యాదీవెన కోసం గతంలో రూ.467 కోట్లు ఖర్చు చేశాం. కానీ, వైకాపా హయాంలో కేవలం 437 మందికే అవకాశం కల్పించారు. ఎస్సీల ఆదాయం పెంచే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నాం అని వివరించారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లులో ఆయన పర్యటించారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేడ్కర్ పోరాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేడ్కర్ పొందుపరిచారు. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ తెదేపా అని గుర్తు చేశారు.

మిగతా 2లో



## పర్యావరణ రక్షణకు మేం పాటు పడుతుంటే...

# వారు ధ్వంసం చేస్తున్నారు

- హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని విమర్శలు
- వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిన కాంగ్రెస్
- హిస్సార్ విమానాశ్రయం ప్రారంభంలో ప్రధాని మోడీ

చండీఘడ్, ఏప్రిల్ 14ప్రజావినికిడి:::అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ప్రధాని మోదీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోదీ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకున్నారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు.

మిగతా 2లో

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

**వర్గీకరణ అమలు చేస్తూ ఉత్తర్వులు**

**ఎన్నో ఏళ్ల పోరాటానికి చట్టబద్ధత వచ్చింది**

**మంత్రులతో కలసి ఉత్తర్వులు ఇచ్చిన సిఎం రేవంత్**



హైదరాబాద్: ఏప్రిల్ 14ప్రజావినికిడి:: తెలంగాణ ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమానికి ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుందని ప్రభుత్వం పేర్కొంది.. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం, మొత్తం 56 ఎస్సీ కులాలను మూడు విభాగాలుగా వర్గీకరించింది. మూడు గ్రూపులుగా విభజన, రిజర్వేషన్ల కేటాయింపు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రూప్-ఆ లో అత్యంత వెనుకబడిన కులాలకు 1 శాతం రిజర్వేషన్, గ్రూప్-ఇ లో మధ్యస్థ లబ్ధిదారులకు 9 శాతం రిజర్వేషన్, గ్రూప్-ఈలో మెరుగైన స్థితిలో ఉన్న కులాలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఈ విధంగా మొత్తం 15 శాతం రిజర్వేషన్లను వర్గీకరించిన రూపంలోనే కొనసాగించనున్నారు. ఈ వర్గీకరణ సామాజిక న్యాయానికి, సమతా స్థాపనకు దోహదపడుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..మిగతాది 2లో...

# అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు?

**కాంగ్రెస్ ఇస్తామన్న రూ. 12 లక్షలపై**

**ఖర్గే, రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలి**

**రూ.12 లక్షల కాదు౫%12 రూపాయలు**

**కూడా ఇవ్వరు రాష్ట్రంలో ఎప్పుడు**

**ఎన్నికలు జరిగినా తుఫాన్ వేగంతో**

**మా పార్టీ అధికారంలోకి వస్తుంది**

**బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

**తెలంగాణ భవన్‌లో ఘనంగా**

**అంబేద్కర్ జయంతి వేడుకలు**

హైదరాబాద్ : ఏప్రిల్ 14ప్రజావినికిడి:
రాష్ట్రంలో ఇప్పుడు ఎన్నికలు పెడితే తుఫాన్ వేగంతో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని ఇంటికి త్వ రగా పంపాలని ప్రజలు కోరుతున్నారని చెప్పారు. కెసిఆర్ మళ్లీ సిఎం కాబోతున్నారని ఆశాభావం వ్యక్తం చే శారు.



తెలంగాణకు మళ్లీ మంచి రోజులు రానున్నాయని ఉద్ఘాటించారు. తెలంగాణ భవన్‌లో సోమవా రం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులతో కలిసి కెటిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వ ర్, శ్రీనివాస్ గౌడ్, శాసనమండలిలో ప్రతిపక్ష నేత మ ధుసూదనాచారి, బిఆర్ఎస్ నేతలు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్,ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ,
రేవంత్ రెడ్డిపైప్రజలు నమ్మకం కోల్పోయారని చెప్పారు. ఆటో వాళ్ల దగ్గర నుంచి అంతరిక్షం వరకు ఎన్నికలు వస్తే.. బిఆర్ఎస్‌కు ఓటు వేస్తామని చెబుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి చెబితే నమ్మరు కాబట్టే..ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను పిలిచి కాంగ్రెస్ ఎస్సి, ఎస్టి డిక్లరేషన్ ప్రకటించిందని తెలిపారు. అబద్ధపు ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని మండిపడ్డారు. దళితులకు అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రూ.12 లక్షల కాదుకదా.. 12 రూపాయలు కూడా ఇవ్వరని విమర్శించారు. దళితబంధు కింద ఇస్తామన్న రూ. 12 లక్షలపై ఖర్గే, రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సి, ఎస్టిలకు విద్యాజ్యోతిల పథకం కింద 10వ తరగతి పాస్ అయితే రూ.10 వేలు, ఇంటర్ పాస్ అయితే రూ.15 వేలు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ.25 వేలు, పిజి చేస్తే లక్ష, పిహెచ్‌డిలు చేస్తే రూ.5 లక్షలు ఇస్తామన్న హామీ ఏమైందని అడిగారు. ఎస్సి, ఎస్టిల అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. అంబేద్కర్ స్ఫూర్తితో కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

(మొదటి పేజి తరువాయి)

మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన పోరాటానికి నేడు చట్టబద్ధత లభించింది. ఇది బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగడంలో ముఖ్యమైన అడుగని అన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో పేదలకు మెరుగైన అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. అలాగే, ప్రభుత్వం చేపట్టిన పలు ప్రజాహిత పథకాలపై ఆయన వివరించారు. యంగ్ ఇండియా స్కూళ్ల ద్వారా నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రైతులు, రైతు కూలీలకు ఎకరాకు రూ.12 వేలు ఆర్థిక భరోసాగా అందిస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవ ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించామని, భూమిపై హక్కుల కోసం భూభారతి పథకానికి శ్రీకారం చుట్టామని వివరించారు. ఈ నిర్ణయాలు తెలంగాణలోని ఎస్సీ వర్గాలకు సామాజిక, ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రగతిపథంలో ముందడుగు వేయడం అని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి తో ముగియనున్న రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు...

(మొదటి పేజి తరువాయి)

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టివిక్రమార్క గారు ఇప్పటికె తెల్ల రేషన్ కార్డ్ దారులకు ఆదాయ ధ్రువీకరణ పత్రం అవసరం లేదని తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని ప్రకటన చేశారు,

**జూన్ 2 నుండి ప్రారంభానికి సన్నహాలు..**

జూన్ 2 నుండి 9 వరకు యువ వికాసం పథకం అనుమతి పత్రాలను అన్ని నియోజక వర్గ,మండల కేంద్రాలలో పంపిణీ చేస్తామని ఈ పథకం ప్రకటించిన నాటి నుండి సాంక్షన్ లెటర్ ఇచ్చే వరకు క్యాలెండర్ ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని రాజీవ్ యువ వికాసం ఎంచుకున్నా పథకానికి కనీసం 3 రోజుల నుండి వారం రోజుల పాటు శిక్షణ ఇచ్చి తర్వాత గ్రౌ0డింగ్ ప్రకీయ పూర్తి చేసేందు యాక్షన్ ప్లాన్ సిద్దం చేసినట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్ర మార్క గారు పేర్కొన్నారు

## మెహుల్ ఛోక్సీ బెల్జియంలో అరెస్టు

న్యూఢిల్లీ : వజ్రాల వ్యాపారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ను రూ.13,850 కోట్ల మేరకు మోసంచేసి విదేశాలకు పారిపోయిన మెహుల్ ఛోక్సీని అరెస్ట్ చేసినట్లు బెల్జియం ధ్రువీకరించింది. మెహుల్ చోక్సీని తమకు అప్పగించాలన్న భారతదేశం అభ్యర్థనను ఆ ప్రభుత్వం పరిశీలిస్తోంది. 65 ఏళ్ల ఛోక్సీ 2018 జనవరి 2న మనదేశం నుంచి విదేశాలకు పరారయ్యాడు. అప్పటి నుంచి అతడిని విదేశాల్లో పట్టుకుని మన దేశానికి రప్పించేందుకు సీబీఐ, ఈడీ కృషిచేస్తున్నాయి. ఏ ప్రిల్ 12న ఛోక్సీని అరెస్ట్ చేశారు. ప్రస్తుతం తమదేశంలోనే నిర్బంధించినట్లు బెల్జియం న్యాయ శాఖ సోమవారం ప్రకటించింది. అంతకుమించి బెల్జియం వివరాలను ప్రకటించలేదు. మెహుల్ ఛోక్సీ, తన సహచరులు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ అధికారులతో కుమ్మక్కై, 2014నుంచి 2017 వరకూ ఆ బ్యాంక్ నుంచి లెటర్స్ ఆఫ్ అండర్, ఫారిన్ లెటర్స్ ఆఫ్ క్రెడిట్ లను మోసపూరితంగా పొం దాడు. ఫలితంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ కు రు.6,097 కోట్ల మేరకు నష్టం వాటిల్లిందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేరంలో అతడి మేనల్లుడు నీరవ్ మోడికి కూడా ప్రమేయం ఉంది. మెహుల్ ఛోక్సీఅరెస్ట్ మోడీ సర్కార్ సాధించిన భారత దౌత్య విజయం అని కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ తెలిపారు. ఛోక్సీని అప్పగించాలన్న బెల్జియం నిర్ణయం గొప్పది అని, అయితే అందుకు చాలా సమయం పట్టవచ్చునని మాజీ దౌత్యవేత్త కెపి ఫాబియన్ అభిప్రాయపడ్డారు. ఉదాహరణకు ముంబై టెర్రర్ దాడుల్లో నిందితుడు తవూర్ రాణాను అమెరికా నుంచి రప్పించడానికి 17 సంవత్సరాలు పట్టిందని గుర్తుచేశారు. ఛోక్సీ విషయంలో ఆ విధంగా ఏళ్లు పట్టకుండా త్వరలోనే అప్పగింత జరగవచ్చునని ఆశిస్తున్నట్లు ఫాబియన్ తెలిపారు.బెల్జియంలో ఛోక్సీ అరెస్ట్ ను సవాల్ చేస్తూ అపీల్ చేస్తామని, అలాగే భారతదేశానికి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తామని మెహుల్ ఛోక్సీ న్యాయవాది విజయ్ అగర్వాల్ తెలిపారు. కేసు రాజకీయ స్వభావంతో కూడుకుని ఉండడం, భారతదేశంలో ఛోక్సీ ఆరోగ్య పరిస్థితికి సరైన చికిత్స పై ఆందోళనలు అన్న రెండు కారణాలపై తాము అప్పగింతను సవాల్ చేస్తామని ఆయన చెప్పారు.

## గత ప్రభుత్వ హయాంలో టిటిడిలో వ్యవస్థలు భ్రష్టు

(మొదటి పేజి తరువాయి)

అని సంచలన ఆరోపణ చేశారు. గోశాలలో నిర్మాణాల పేరుతో కాంట్రాక్టర్ల నుంచి కమిషన్లు తీసుకున్నారని అన్నారు. గత పాలకమండలి గోశాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, రెండు సార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు జరిగాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గోవులు తాగే నీళ్లు నాచు పట్టేసినా పట్టించు కోలేదని ఈవో శ్యామలరావు అన్నారు.నాచు పట్టేసిన నీళ్లను గోవులకు పట్టించారు. పురుగులు పట్టేసి వినియోగించు కోలేని నీళ్లు పట్టిస్తారా విజిలెన్స్ వాళ్లు వెళ్లేందుకు కూడా గతంలో అనుమ తించలేదు. హిందువుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశంపై చాలా జాగ్రత్తగా ఉండాలి కదా.. గోశాల ఆవరణలో చెల్లాచె దురుగా మెడిసిన్స్ పడేశారు. మార్చి 2021 నుంచి మార్చి 2024 వరకు భారీగా అక్రమాలు జరిగాయి. గత ఐదేళ్లలో చనిపోయిన ఆవుల వివరాలు దాచిపెట్టారు. ఆవులు లేని గోశాలకు దాణా పేరుతో నిధులు దుర్వినియోగం చేశారు.గత ప్రభుత్వ హయాంలో తితిదే ఐటీ విభాగంలో ఉన్నతస్థాయి అధికారి నియామకంలో నిబంధనలు గాలికొదిలేశారు. జీఎం స్థాయి అధికారి నియామకా ల్లో అక్రమాలకు పాల్పడ్డారు. ఐటీ విభాగం వైఫల్యంతో భారీగా అక్రమాలు జరిగాయి. ఒక దళారి 50 సార్లు ఆర్జిత సేవల టికెట్ పొందారు. ఆవు నెయ్యి కొనుగోలులో అక్రమాలు చోటు చేసుకు న్నాయి. అన్న ప్రసాదంలో నాణ్యత లోపించింది. స్వామివారికి ఆర్గానిక్ ప్రసాదాల పేరుతో పలు అక్రమాలు చేశారు. రూ.3 కోట్ల విలువైన సరకులకు రూ.25 కోట్లు- చెల్లించారు. జూన్ 2024లో ఈవోగా బాధ్యతలు తీసుకునే ముందు సీఎం చంద్రబాబును కలిశా. తితిదేలో వ్యవస్థలు పాడయ్యాయి.. వాటిని సరిచేయాలని ఆయన చెప్పారు. పది నెలల్లో ఎన్నో ప్రక్షాళన కార్యక్రమాలు చేపట్టాం. భక్తుల మనోభావాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరిచామని ఈవో శ్యామలరావు తెలిపారు.

## అంబేద్కర్ ఆశయాలు భవిషత్ తరాలకు స్ఫూర్తిదాయకం: జగన్



**అమరావతి** : ఏప్రిల్ 14ప్రజావినికిడి: అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ కృషి చేశారని..సమానత్వం, సాధికార తను అందించారని వైసిపి అధినేత జగన్ తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వైఎస్ జగన్ ఘనంగా నివాళులర్పిం చారు. తమ పాలనలో అంబేద్కర్ ఆశయాలతో ముందడుగు వేశామన్నారు. అణగారిన వర్గాలకు గౌరవం, న్యా యం కోసం ఎప్పుడూ పనిచేస్తామని తెలియజేశారు. అంబేద్కర్ ఆశయాలు భవిషత్ తరాలకు స్ఫూర్తిదాయకమని జగన్ పేర్కొన్నారు.

# అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనకు మళ్లీ వెలుగులు

(మొదటి పేజి తరువాయి)

దళితుల హక్కులు కాపాడాలని ఆదేశాలు ఇచ్చాం. సొంతూరిలోనే బంగారు భవిష్యత్తు ఉందని యువత ప్రస్తుతం భావిస్తున్నారు.

పేదలకు అండగా ఉంటానని అందరికీ హామీ ఇస్తున్నా. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలివస్తున్నాయి. సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తాం. రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వారికి 8 లక్షల ఎకరాలను తెదేపా ప్రభుత్వం గతంలో పంపిణీ చేసిందని చంద్రబాబు తెలిపారు.



అంతకుముందు గ్రామంలో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అంబేద్కర్ చిత్రపటాల ప్రదర్శనను తిలకించారు. అనంతరం పీ4 కార్యక్రమాల లబ్ధిదారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. మార్గదర్శులు, బంగారు కుటుంబం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకున్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలి. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నాం. ప్రపంచంలో చాలా మంది తెలుగువారు ఉన్నారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి. మార్గదర్శి, బంగారు కుటు-ంబంలో అందరూ భాగస్వాములు కావాలి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన కోసం పీ4 తెచ్చాం. ప్రైవేటు- భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం పనిచేస్తున్నాం. పొన్నెకల్లులో ఇంకా 300 మందికి మరుగుదొడ్లు లేవు, 6 నెలల్లో నిర్మిస్తాం. తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. ఎప్పుడూ చూడని భయంకర రాజకీయాన్ని 2019-24 మధ్య చూశానని సీఎం చంద్రబాబు అన్నారు. చివరకు తాను కూడా బయటకు రాలేని పరిస్థితి కల్పించారని ధ్వజమెత్తారు. జగన్ హెలికాప్టర్‌లో వస్తుంటే కిందనున్న చెట్లను నరికివేశారని గుర్తు చేశారు. ప్రజల అభిమానంతో తెదేపా తరఫున 94శాతం అభ్యర్థులు గెలిచారని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం తమదని చంద్రబాబు తెలిపారు. మీలో రాజధాని ఉత్సాహం కనిపిస్తుంది.. భవిష్యత్తులో మేము ఎక్కడికీ వెళ్లాల్సిన పని లేదన్న సంతోషం మీలో కనిపిస్తుంది అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది.. మనం ఇలా సంతోషంగా ఉన్నామంటే అంబేద్కర్ రాజ్యాంగమే కారణం.. నేను మీకు ఆయుధాలు ఇవ్వలేదు... ఓటు హక్కు ఇచ్చాను అని అంబేద్కర్ అన్నారు.. గత ఐదేళ్లలో ఆనందంగా ఉన్నారా అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. ఇక, రాజధానిని స్మశానం అన్నారు.. ఈ రోజు స్వేచ్ఛా వాతావరణంలో మాట్లాడుకుంటున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2019 నుంచి 2024 వరకూ భయంకరమైన వాతావరణం ఉంది.. నా జీవితంలో అలాంటిది ఎప్పుడూ చూడలేదు.. నేనుకూడా బయటకు రాలేని పరిస్థితి ఉండేదన్నారు.. హెలికాప్టర్ లో వస్తే కింద ఉన్న చెట్లను నరికేశారు.. ఎన్నికలలో నిలబెట్టిన వారిలో 94 శాతం మంది గెలిపించారు.. పేదలకు అండగా ఉంటాను, సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పాను.. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందిస్తున్నాం.. కూటమి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటు-ందన్నారు. అలాగే, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది.. ఎన్టీఆర్ కు అంబేద్కర్ అంటే అమితమైన గౌరవం ఉండేదని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడే అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చారు అని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. నేను అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఒక కుటుంబాన్ని కలిశాను.. చిన్న రేకుల ఇంట్లో ఉంటు-న్నారు.. ఒకతను కార్పెంటర్, మరొకరు మెకానిక్ గా పని చేస్తున్నారు.. ఆ ఇంట్లో 10 మంది ఉన్నారు.. క్షేత్రస్థాయిలో చూస్తేనే వాస్తవ పరిస్థితి అర్థమవుతుంది.. అందులో నుంచి పుట్టిన ఆలోచనే పీ-4 కార్యక్రమం అన్నారు. ఇక, ప్రతినెలా మీటింగులు పెట్టాం.. గ్రామంలో ఎక్కడా దళితులపై దాడులు జరగకూడదని ఆదేశించాను.. ఇప్పుడు ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రావడం లేదు.. భవిష్యత్తులో ఎస్సీల పిల్లలందరూ చదువుకునేలా చూస్తాం.. రత్నలత తండ్రి ఎంత ఆనందంగా ఉన్నారో చూశాం.. కూతురు విదేశంలో ఉద్యోగం చేస్తున్నదుకు సంతోషంగా ఉందన్నారని చంద్రబాబు తెలిపారు.

## పర్యావరణ రక్షణకు మేం పాటు పడుతుంటే... వారు ధ్వంసం చేస్తున్నారు

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. తెలంగాణలో అటవీ సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం మనం ఎప్పటికీ మర్చిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. అంబేద్కర్ జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమానించిందని మండిపడ్డారు. రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసిందని ఆగ్రహించారు. వ్యవస్థ నుంచి ఆయన్ను దూరంగా ఉంచేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. అంబేద్కర్ మరణం తర్వాత, ఆయన జ్ఞాపకాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాసాహెబ్ సమానత్వం కోసం నిలబడ్డారని, కానీ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసిందని ఆరోపించారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం-2025ను వ్యతిరేకిస్తూ మత ఛాందసాన్ని పెంచి పోషిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చారని ప్రధాని మోదీ ఆరోపించారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల వర్గాలకు చేరాయో లేదో తెలుసుకునే విషయాన్ని సైతం కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారం పొందేందుకు రాజ్యాంగాన్ని ఓ ఆయుధంగా కాంగ్రెస్ మార్చిందని ధ్వజమెత్తారు. ఎమర్జెన్సీ సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి అప్పటి కాంగ్రెస్ ప్రధాని.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేశారని విమర్శించారు. రాజ్యాంగం గురించి హస్తం పార్టీ నేతలు పదేపదే మాట్లాడతారని, కానీ దాన్ని ఎప్పుడూ అమలు చేయలేదని చురకలు అంటించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ముస్లిం ఛాందసవాదులను బుజ్జగించడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసునని, కొత్త చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని రూల్స్‌ను మార్చేసిందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేముంటే పార్టీ అధ్యక్షుడి పదవి ముస్లింలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతం టిక్కెట్లు- వారికే ఇచ్చి, వారు గెలిచి ఉంటే తమ అభిప్రాయాలను వారు వ్యక్తం చేసి ఉండేవారు కాదా అని నిలదీశారు. ఎవరికీ మంచి చేయరాదన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని అన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నా యన్నారు.



కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ స్ఫూర్తిని హత్య చేశారని దుయ్యబట్టారు. రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదని అన్నారు. పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. కాగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. మరోవైపు వక్ఫ్ సవరణల చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది 14, 25, 26 ఆర్టికల్స్‌ను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ముస్లింలు దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన ఆందోళనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు అదుపుతప్పడంతో 110 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# భూ వివాదాలకు చెల్లు

(మొదటి పేజి తరువాయి)

చివరకు, భూముల వివాదాలు లేని తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వివరించారు. తెలంగాణ రికార్డ్ ఆఫ్ రైట్స్- 2025 (భూ భారతి)' చట్టాన్ని సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. "తెలంగాణలో ధరణి పీడకలగా మారింది. తహసీల్దార్‌ను తగులపెట్టే స్థాయికి, ఇబ్రహీంపట్నంలో జంట హత్యలకు కారణమైంది. సిరిసిల్లలో ఒక మహిళ అధికారుల చుట్టూ తిరిగినా.. తహసీల్దార్ స్థాయిలో సమస్య పరిష్కారం కాకపోవడంతో తాళిబొట్టును కార్యాలయానికి వేలాడదీసి.. సమస్యను పరిష్కరించాలని విజప్తి చేసే దాకా వెళ్లింది. కానీ, భూ వివాదాలకు రెవెన్యూ సిబ్బంది మూలమంటూ వారిని దోషులుగా, దొంగలుగా చిత్రీకరించి.. ఆ భూముల చట్టాలను కొద్దిమందికి చుట్టాలుగా మార్చి.. వేలాది ఎకరాలు కొల్లగొట్టారు" అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని, చెప్పినట్లే.. ప్రజల అభిప్రాయాలను సేకరించి.. రైతు సమస్యల శాశ్వత పరిష్కారానికి సరళంగా భూ భారతి చట్టం తీసుకొచ్చామని చెప్పారు.తమ ప్రభుత్వం రెవెన్యూ సిబ్బందిని సంపూర్ణంగా విశ్వసిస్తుందని, వారిని దొంగలు, దోపిడిదారులు, అవినీతిపరులుగా చిత్రీకరించబోదని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. వ్యక్తులు తప్పు చేస్తే కఠినంగా ఉంటామని, అంతే తప్ప వ్యవస్థను దోషిగా నిలబెట్టడాన్ని వ్యతిరేకిస్తామని అన్నారు. ఇంత గొప్ప లక్ష్యాన్ని ప్రజలకు చేరవేసే ప్రతినిధులు రెవెన్యూ సిబ్బందేనని, భూ భారతిని అమలు చేసేది వారేనని, ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే వారి ద్వారానే సాధ్యమవుతుందని చెప్పారు. గ్రామాలకు వెళ్లి.. ప్రతిష్ఠకు ఎక్కడ భంగం కలిగిందో.. అక్కడే ప్రక్షాళన చేసి, త ప్పులను కడిగేయాలని పిలుపునిచ్చారు. ప్రజా దర్బార్లు నిర్వహించి రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సిబ్బంది ఏ గ్రామానికి వెళ్లినా రైతులు భోజనం పెట్టి, గౌరవం ఇచ్చే విధంగా భూముల సమస్యలను పరిష్కరించాలని సూచించారు.మనుషులకు ఆధార్ ఉన్నట్లే.. భూమికి భూధార్ తీసుకొస్తామని సీఎం రేవంత్ చెప్పారు. ప్రతి కమతానికి భూధార్ నంబర్ ఇస్తామని, భూమి సరిహద్దులను పక్కాగా కొలిచి కార్డులు జారీ చేస్తామని ప్రకటించారు. రాబోయే రోజుల్లో కొలతలు వేసి.. హద్దులు నిర్ణయించి.. భవిష్యత్తులో ఏ సమస్యలు రాకుండా చట్టాలను బలోపేతం చేద్దామన్నారు.భూమిపై హక్కులు కోల్పోయిన రైతులకు తిరిగి హక్కు కల్పించే ఉద్దేశంతో భూ భారతి చట్టం తీసుకొచ్చామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సరళంగా.. సామాన్యులకు అర్థమయ్యేలా.. ఎటువంటి మతలబులూ లేకుండా తీసుకొచ్చిన అద్భుత చట్టమిదని చెప్పారు. "భూమితో పెనవేసుకున్న రైతుల జీవితాల్లో అల్లకల్లోలం సృష్టిస్తూ ధరణి చట్టం తెచ్చారు. పదేళ్లపాటు అసెంబ్లీలో చర్చకు వచ్చిన ప్రతి సందర్భంలో ధరణి శాపంగా మారిందని, రైతుల హక్కులను కొద్దిమంది పెత్తందారుల కాళ్ల దగ్గర పెడుతున్నారని చెబితే ఆనాటి పాలకులు పట్టించుకోలేదు. 24 లక్షల ఎకరాలపై హక్కులను కాలరాశారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే ధరణిని బంగాళా ఖాతంలో వేస్తామని చెప్పాం.. చెప్పినట్లే చేశాం" అని తెలిపారు."కొత్త రాష్ట్రంలో కొత్త చట్టాలు చేయడం సాధారణం. కానీ, చట్టం చేస్తే అది ప్రజలకు చుట్టంలాగానో.. ఉపయోగకరంగానో ఉండాలి. కానీ, గత పాలకులు వారి స్వార్థం కోసం.. నాలుగు గోడల మధ్య నలుగురు వ్యక్తులు కూర్చుని చట్టం చేశారు. రూల్స్ లేవు. దొరగారికి ఏ ఆలోచన వస్తే.. అదే నిబంధన. వాళ్లు చెప్పినట్లు చేయలేదనే వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేశారు. ధరణి చట్టంతో ప్రజలు అష్టకష్టాలు పడ్డారు. ఆస్తులు కాపాడుకోలేక.. రికార్డులో పేరు లేదని ప్రజలు పడిన ఆవేదన అంతా కాదు. భూ ఆసాములకు కంటి మీద లేకుండా చేశారు" అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
మంగళవారం 15 ఏప్రిల్ 2025

# శ్రీ గురు లోకామసంద్ మహారాజ్ బావోజీ బ్రహ్మోత్సవ వేడుకలు..

### హాజరైన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి..





**ప్రజావినికిడి,(కొడంగల్):** కొడంగల్ నియోజకవర్గం కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డి పల్లి గ్రామంలో శ్రీ గురు లోకామసంద్ మహారాజ్ బావోజీ జాతర 2025 సంవత్సర బ్రహ్మోత్సవ వేడుకలకు ముఖ్య అతిధులుగా హాజరైన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,ఎమ్మెల్సి నాగరకుంట నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి బోవోజీ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మాజి జెడ్పిటిసి కోట్ల మహిపాల్ బీఆర్ఎస్ నాయకులు దామోదర్ రెడ్డి,మధుసూదన్, శ్రీను యాదగిరి విష్ణువర్ధన్ రెడ్డి, నారాయణరెడ్డి మహేందర్ రెడ్డి, నవాజ్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి

## సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు, వేసి నివాళులు అర్పించిన డాక్టర్,ఆలేటి శ్రీనివాస్ గౌడ్..





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**ఎల్బీనగర్ నియోజకవర్గం లో ఘనంగా రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు వేడుకలు ఎల్బీనగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన పవన్ సాయి హాస్పిటల్ ఎండి,ఆలేటి శ్రీనివాస్ గౌడ్,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమ సమాజ స్థాపన కోసం అంబేద్కర్ తన జీవితాంతం కృషి చేశారు.బాబా సాహెబ్ ఆశయాలు కొనసాగించడమే ఆ మానీయునికి ఇచ్చే ఘనమైన నివాళులు అంబేద్కర్ ఆలోచనలు ఆశయాలు మనందరికీ మార్గదర్శకంగా నిలవాలి ఆయన ఇచ్చిన ఓటు హక్కు రాజ్యాంగం ద్వారా లభించిన విలువైన స్వేచ్ఛ అరులైన ప్రతి ఒక్కరికి దీనిని సద్విని చేసుకోవాలని ఆయన తెలిపారు.అలాగే అన్ని వర్గాల అభివృద్ధికి రిజర్వేషన్లు ఎంతో కీలకమని ముఖ్యంగా బహుజన వర్గాలకు రిజర్వేషన్లు జీవితంలో మెరుగైన మార్పు తీసుకొస్తాయని అన్నారు.భారత రాజ్యాంగ శిల్పిగా ప్రజాస్వామ్య పరిరక్షకునిగా సంఘసంస్కర్తగా విఖ్యాతుడైన అంబేద్కర్ కు భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇవ్వడం అభినందనీయం అన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించిన కొమ్ము బాబు





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబు సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ కూడలి వద్ద,అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి,నివాళులు అర్పించిన కొత్తపేట డివిజన్ దళిత సంఘం అధ్యక్షులు కొమ్ము బాబు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అంటరానితనం కుల వివక్షత పై అలుపెరుగని పోరాటం చేసి అసమానతలు తొలగించడానికి ఎనలేని కృషి చేసిన గొప్ప,దార్శనికులని,ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తిదాత అంబేద్కర్ అని,భారత స్వతంత్ర సమరయోధుడు దళిత,బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి,అంతురాలు లేని భారతీయ సమాజ కోసం పరితపించి భారత రాజ్యాంగం రూపకల్పన,చేసిన,బహుముఖ ప్రజ్ఞాశాలి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడ్డాల రమేష్ ఎన్ మోహన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీఎన్జీవోస్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి




**ప్రజావినికిడి, (నాంపల్లి):** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని హైదరాబాద్ నాంపల్లి టీఎన్జీవోస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా తెలంగాణ సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎం హుసేని ముజీబ్ హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని బడుగు బలహీన వర్గాలకు కొరకు పాటుపడతామని అన్నారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పూర్తిస్థాయిలో అమలుపరచడం కొరకు తన వంతు సాయశక్తిగా పనిచేస్తానని అన్నారు. తెలంగాణ కోసము ఉద్యోగులు ఎలా కొట్లాడారు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలుపరచడం కొరకు మరో ఉద్యమాన్ని చేపట్టాలని ఆ ఉద్యమానికి తన వంతు బాధ్యతగా ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జిఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.విక్రమ్,అధ్యక్షులు కార్యదర్శి కురాడి శ్రీనివాస్, అసోసియేటెడ్ అధ్యక్షులు కేఆర్ రాజ్ కుమార్,కోశాధికారి బాలరాజు,సెంట్రల్ యూనియన్ స్పోర్ట్స్ సెక్రటరీ శంకర్,ఈసీ మెంబెర్స్ శ్రీముఖి, ఏపిఆర్వో వహీద్,4వ తరగతి ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఖాదర్,కోశాధికారి ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** బాబు జగ్జీవన్ రావ్ భవన ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోషలిస్ట్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థులు విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను స్మరిస్తూ నేడు మనము ఈ స్థితిలో ఉన్నామంటే ఆయనే ఆదర్శ మహనీయుడని విద్యార్థి సంఘం నాయకులు కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఎల్లప్పుడు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు శాలువాతో సన్మానించి మెమెంటోళ్లను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థినులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మంగలిపల్లి మహేష్ ఆధర్వంలో అబ్దుల్లాపూర్మెట్ లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు..





**ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్ మెట్టు):** అబ్దుల్లాపూర్ మెట్టు మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని అబ్దుల్లాపూర్ మెట్టు అంబేద్కర్ సంఘం యువజన అధ్యక్షులు మంగలి పల్లి మహేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మంగలి పల్లి మహేష్ మాట్లాడుతూ,ఆయన దేశానికి చేసిన సేవను కొనియాడారు.అంటరానితనం కుల వివక్షలపై అలుపెరుగని నిరంతర పోరాటం చేసిన మహనీయుడన్నారు.అస్తిత్వ ఉద్యమాలకు దశదిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత అని అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత, భారతీయ నాయకుడు గొప్ప సంఘసంస్కర్త భారతదేశ ఆ మహనీయుని ఆశయ సాధనకై కృషి చేస్తూ ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):ఏప్రిల్14,** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం ఆధ్వర్యంలో ఎల్బీనగర్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఆయన దేశానికి చేసిన సేవను కొనియాడారు.అంటరానితనం కుల వివక్షలపై అలుపెరుగని నిరంతర పోరాటం చేసిన మహనీయుడన్నారు.అస్తిత్వ ఉద్యమాలకు దశదిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత అని అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత, భారతీయ నాయకుడు గొప్ప సంఘసంస్కర్త భారతదేశ ఆ మహనీయుని ఆశయ సాధనకై కృషి చేస్తూ ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ కౌలె.జగన్నాథం,గౌరవ అధ్యక్షురాలు సావిత్రి పట్నాల ఉపాధ్యక్షులు దాసోజు లక్ష్మణ్, సలహాదారులు కనపర్తి లక్ష్మణ్,సీనియర్ నాయకులు కౌలె లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం.. ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..





**ప్రజావినికిడి,(నాగోల్):** నాగోల్ డివిజన్ లోనితెలంగాణ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం.. ఆధ్వర్యంలోఅంబేద్కర్ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించి పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించ బడినది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగోల్ గ్రామం మాజీ సర్పంచ్ గోల్కొండ మైసయ్య అదేవిధంగా నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ బిజెపి నాయకులు కందికంటి కన్న గౌడ్ విచ్చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తర్వాత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమానికి నాగోల్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు తూర్పటి చిరంజీవి బిజెపి డివిజన్ అధ్యక్షులు మంగ శ్రీకాంత్,డప్పు వెంకటేష్,గట్టు డాకయ్య డప్పు నర్సింహా రాజు సగ్గు రమేశ్,చిత్రల జేగదీష్ కొము బాబు,సంఘఅధ్యక్షులు డప్పు వినోద్ కుమార్ప్రధాన కార్యదర్శి కత్తులు అనిల్ కోశాధికారి డప్పు సాయి కిరణ్ సంగా సభ్యులు సగ్గు వేణు. డప్పు సాయిరాం, కమలాకర్ ఎడ్ల రాజేష్, గట్టు హరి,పంగ రేవంత్,పిలయిపలి నర్సింగ్,సగ్గు రాజేష్ పింకీ,మైనం పవన్, సగ్గు వంశీతదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):ఏప్రిల్ 14** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ రాష్ట్ర సంఘం అధ్యక్షుడు అంబాల మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.కులనిర్మూలన కొరకు,దళితుల సమస్యల పైన పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో 134వ అంబేద్కర్ జయంతి..



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** భారతరత్న డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్,కన్నే రమేష్ యాదవ్,మాజీ కార్పొరేటర్ వనం రమేష్,సందీప్ యాదవ్,క్షీరసాగర్, మేకల సారంగపాణి, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు..



ప్రజావినికిడి,(నాగోల్):జైపూరి కాలనీలో సోమవారంరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో జైపూరి కాలనీ మాజీ అధ్యక్షులు శ్యామల యాదగిరి మాజీ వార్డ్ నెంబర్ గుమ్మడి వెంకట్ రెడ్డి ఎమ్మార్పీఎస్ నాయకులు సంపత్ కుమార్ ఎంఆర్పిఎస్ అతిథులు రవికుమార్ సతీష్ సంతోష్ రాము కాలని.వాసులుపిల్లలు పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రేపటి నుంచి టెట్ దరఖాస్తులు

హైదరాబాద్: ఏప్రిల్ 14ప్రజావినికిడి:
ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టిజి టెట్ 2025) దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ మంగళవారం(ఏప్రిల్ 15) ప్రారంభం కానున్నది. అర్హులైన అభ్యర్థులు ఈనెల 30వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. పాఠశాల విద్యా అధికారిక వెబ్ సైట్ **%http://schooledu.telanganga.gov.in%**లో మరింత సమాచారం పొందవచ్చు. టెట్ పేపర్-1కు డి.ఇడి, పేపర్ -2కు బి.ఇడి పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులు. ఈ నెల 11వ తేదీన టెట్ నోటిఫికేషన్ విడులైన విషయం తెలిసిందే. జూన్ 15 నుంచి 30 వరకు ఆన్‌లైన్ విధానంలో టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు టెట్ పరీక్షలు నిర్వహించనుండగా, జూన్ 9 నుంచి హాల్ టికెట్ల డౌన్‌లోడ్‌కు అవకాశం కల్పించనున్నట్లు తెలిపింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## బేడ బుడగ జంగం కమ్యూనిటీ ఆధ్వర్యంలో

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు..





**ప్రజావినికిడి,(నాగోల్):**
చదువు పట్టుదల ఉంటే పేదోడైన ప్రపంచమేదావి కాగలడని నిరూపించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్..అంబేద్కర్ ను అవమానించిన"అంటరాని వారిగా చూసిన" ఈ దేశానికి రాజ్యాంగ రూపకర్త అయ్యారు.

భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నాగోల్ ఖుషి నగర్ లో అంబేద్కర్ చిత్రపటానికి బెడ బుడగ జంగం కమ్యూనిటీ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు.ఆర్ నరహరి,జనార్ధన్ పి.రవి,చెలిమండ్ల ప్రతాప్ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభివృద్ధికి అలుపెరుగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త" అంబేద్కర్నిరుపేద కుటుంబంలో పుట్టిన అంబేద్కర్" భారత రాజ్యాంగ రూపకర్త అయ్యారు. అంటే ఆయన చదువుకున్న చదువే ఎన్ని అవమానాలు ఎదురైనా పట్టుదలతో నా జాతిని మేల్కొల్పాలని,స్వేచ్ఛా సమానత్వం కోసం ఉద్యమమే చేశారు. అడుగడునా అవమనపర్చినారని అన్నారు.పట్టుదల ఉంటే ప్రపంచ మెదవి కాగలడని నిరూపించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చదువుతో దేనైన సాధించవచ్చని నిరూపించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ ఆయన ఆశయ సిద్ధాంతాలను అనుగుణంగా స్వేచ్ఛా సమానత్వ కోసం పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త అంబేద్కర్ ను అంటరాని వారిగా చూసిన"ఎన్నో అవమానాలు చేసిన ఈ దేశానికి రాజ్యాంగ రూపకర్త అయ్యారు. అనిబెడ బుడగ జంగం కమ్యూనిటీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలోఆర్ నరహరి జనార్ధన్ పి.రవి,చెలిమండ్ల ప్రతాప్తూర్పాటి మురళీధర్ఆర్ జనార్ధన్, బైలపాటి రవి సెల్మండ్ల ప్రతాప్ నూనె శివశంకర్ రాసులురి నరహరి మహిళా నాయకురాళ్లు తూర్పాటి నవనీత, ఇప్పకళ్యాణి,రసునురి సుగుణమ్మ,బత్తుల బాలమణి, చెరుకు కవితతదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవితానికి సంబంధించిన 5 స్థలాలను

# పుణ్యక్షేత్రాలుగా మార్చిన చరిత్ర బీజేపీది

### బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్..



ప్రజావినికిడి, (భువనగిరి):
అంబేద్కర్ జీవితానికి సంబంధించిన 5 స్థలాలను పుణ్యక్షేత్రాలుగా మార్చిన చరిత్ర బీజేపీదని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్ అన్నారు. మూట కొండూర్ బిజెపి అధ్యక్షుడు ఎల్లముల శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్ విచ్చేశారు. ముందుగా వారు అంబేద్కర్ కు పూలమాలను వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మంచి రోజులు మన దేశానికి వచ్చినప్పుడు,పేదోడు పీఠం ఎక్కినప్పుడు, దళితుడు గ్రామ అభివృద్ధిలో ముందుండినడిచినప్పుడు మనకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టు అని అన్నారు.డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే ఈ దేశానికి నిజమైన జ్యోతి.అందుకే బిజెపి ప్రభుత్వం వారికి భారత రత్న బిరుదు ఇచ్చి గౌరవించినది.ఈ రోజు ఓ గిరిజన మహిళ ద్రౌపది ముర్ము దేశపు మొదటి ఆదివాసి రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టారు. ఇది వారి కుటుంబ శక్తి వల్ల కాదు బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం వల్లే సాధ్యమైంది.అలాంటి మహానేత జ్ఞాపకార్థంగా బిజెపి ప్రభుత్వం అయిదు పవిత్ర స్థలాలను "పంచతీర్థ"గా అభివృద్ధి చేసింది. మౌన్,నాగ్‌పూర్, ముంబై,లండన్,ఢిల్లీ ఈ ఐదు ప్రదేశాల్లో అంబేద్కర్ జ్ఞాపకాలను పదిలపరిచింది.ఢిల్లీలో అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ ను ఏర్పాటు చేసింది బీజేపీ పాలనలోనే అన్నారు.రాజ్యాంగ నిర్మాతకు ఇవ్వాల్సిన గౌరవం చేతల్లో బీజేపీ చూపిందని రచ్చ శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల కన్వీనర్ బైరపాక స్వామి,కో కన్వీనర్ చంద్ర శేకర్, గాజుల బాలరాజు, ఆలేటి నాగరాజు,పల్లా జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్..

### ఆయన జీవితం అందరికీ ఆదర్శం - పాలమూరు ఎమ్మెల్సీ ఎన్.నవీన్ కుమార్ రెడ్డి..

### కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్టణం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు..





**ప్రజావినికిడి,(కొడంగల్):**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గొప్ప సంఘ సంస్కర్త అని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా
కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకలకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఈ సందర్భంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిలు మాట్లాడుతూ,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని,ప్రతి ఒక్కరిలో ఉన్నత చదువులు చదివేలా చైతన్యం కలిగించారన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.యువత నూతన ఒరవడిని సృష్టించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కోట్ల మహిపాల్ బి ఆర్ ఎస్ నాయకులు దామోదర్ రెడ్డి మధుసూదన్ శ్రీను యాదగిరి విష్ణువర్ధన్ రెడ్డి నారాయణ రెడ్డి మహేందర్ రెడ్డి నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె నోటీసు ఇచ్చి మూడు నెలల కావస్తున్నా

# ఆర్టీసీలో చలనం లేదు..

### థామస్ రెడ్డి..



**ప్రజావినికిడి, (హైదరాబాద్):**
యూనియన్ లు సమ్మె నోటీసు ఇచ్చి దాదాపు మూడునెలలు కావస్తున్నాఇప్పటి వరకు ఆర్టీసీలో ఎలాంటి చలనం లేదని ఆర్టీసీ జేఏసీ వైస్ చైర్మన్ థామస్ రెడ్డి ధ్వజమెత్తారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,సమ్మె నోటీసు ఇచ్చినా కూడా యూనియన్లతో ఎందుకు చర్చించడం లేదని ప్రశ్నించారు. ఆర్టీసీ ఎండీ సజ్జనర్ కార్మికుల కోసం ఎంతో చేశామని ప్రకటన జారీ చేసే ముందు అసలు కార్మిక సంఘాలు సమ్మె నోటీసులో పెట్టిన డిమాండ్లలలో ఏ ఒక్కదానికైనా వివరణ ఇచ్చారా అని నిలదీశారు.గత 75 సంవత్సరాల పై బడి అత్యుత్తమ సేవతో సామాన్య ప్రజల రవాణా సంస్థగా ఆర్టీసీని నిలబెట్టి%శీ%ది కార్మిక వర్గమని దుయ్యబట్టారు. ప్రస్తుతం 40 వేల మంది పైచిలుకు కార్మికులు పనిచేస్తున్న ఆర్టీసీ లో ట్రేడ్ యూనియన్ లను గుర్తించకపోవడం కార్మిక చట్టాలకు విరుద్ధమని అన్నారు. వెల్ఫేర్ బోర్డుల పేరు చెప్పి గత మూడు సంవత్సరాల నుండి కార్మికులను మోసం చేయడం ఎంత వరకు సమంజసమని అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు అంగీకరించినా హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినా కూడా ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించకుండా, యూనియన్ ల పునరుద్ధరణ జరగక పోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ జేఏసీ నేతలతో చర్చించాలని లేని పక్షంలో సమ్మె తప్పదని ఆర్టీసీ జేఏసీ వైస్ చైర్మన్ థామస్ రెడ్డి హెచ్చరించారు.

# మహోన్నత వ్యక్తి అంబేద్కర్ ఆయన జీవితం అందరికీ ఆదర్శం..

**ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి..**

**తీగాపూర్ లో ఘనంగా అంబేద్కర్ విగ్రహాని ఆవిష్కరించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**

**అంబేద్కర్ విగ్రహ దాత మాజీ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్మోహన్ రెడ్డి..**

**హాజరైన కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి,ఎమ్మె సత్యనారాయణ, దేవేందర్ యాదవ్..**






**ప్రజావినికిడి,(నందిగామ):**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గొప్ప సంఘ సంస్కర్త అని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు.అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని కొత్తూరు మండలంలోని తీగాపూర్ లో మైసిగళ్ల రమాదేవి రమేష్,అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి,జగన్ మోహన్ రెడ్డి,ఎమ్మె సత్యనారాయణ, దేవేందర్ యాదవ్లతో కలిసి అంబేద్కర్ విగ్రహావిష్కరించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్మోహన్ రెడ్డి ఇప్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని,ప్రతి ఒక్కరిలో ఉన్నత చదువులు చదివేలా చైతన్యం కలిగించారన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చీర మల్లయ్య,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్,తీగాపూర్ మాజీ సర్పంచ్,మెండే నర్సింహా యాదవ్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్,గంగోళ్ళ హరినాథ్ రెడ్డి,మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య,మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్,మధుసూదన్ రావు,బీసీ మహిళ నాయకురాలు వరలక్ష్మి,శివా చారి అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ చిత్రా అనిల్,వైస్ ప్రెసిడెంట్ మైసిగళ్ల పవన్ కుమార్,కర్రోళ్ల లక్ష్మయ్య,యువ నాయకుడు,రవి,తుప్పుడు నరసయ్య, ఏఎన్ఎం అంజమ్మ, వేణు,చీర ప్రభాకర్, పబ్బే జనార్ధన్, మాచగల నర్సిమా, గోవర్ధన్,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..





ప్రజావినికిడి,(ఎల్బీనగర్):భారత రాజ్యాంగ పితామహుడు డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సోమవారం రోజు ఎల్బీనగర్ లోని కామినేని కూడలి వద్ద ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,భారత రాజ్యాంగ శిల్పిగా,ప్రజాస్వామ్య పరిరక్షకునిగా,సంఘసంస్కర్తగా,విఖ్యాతుడైన అంబేద్కర్ కు భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇవ్వడం అభినందనీయం అని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తుంది

### : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ షాద్ నగర్ ముఖ్య కూడలిలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ జయంతిని కాంగ్రెస్ ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు.అనగారిన వర్గాలకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఒక దిక్సూచి అన్నారు.

# సన్న బియ్యం లబ్ధిదారుని ఇంటి భోజనం చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి..



ప్రజావినికిడి,(కొత్తూర్):షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూర్ మున్సిపాలిటీ 11 వార్డు ఎస్సి కాలనీ లో గాలిగాని ఇస్తారీ లబ్ధిదారుని ఇంట్లో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి భోజనం చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు..తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..




**ప్రజావినికిడి,(రాజేంద్రనగర్):**
డా.బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్ నియోజకవర్గం లో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ మరియు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలుచోట్ల అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.సోమవారం రోజు సందర్భంగా అయన మాట్లాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత,గొప్ప సంఘ సంస్కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు! ఆయన కేవలం ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి.అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన పోరాటం, రాజ్యాంగం ద్వారా ఆయన కల్పించిన సమానత్వం ఎప్పటికీ గుర్తుండిపోతాయి.ఆయన చూపిన బాటలో నడుస్తూ, సమాజంలో మరింత న్యాయం,సమానత్వం సాధించడానికి మనమందరం కలిసి కృషి చేద్దాం. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం..అని ఎమ్మెల్యే అన్నారు.

# కారులోనే కడతేరారు



చేవెళ్ల ఏప్రిల్ 14ప్రజావినికిడి:
కారు డోర్ లా క్ కావడంతో ఊపిరి ఆడక ఇద్దరు చిన్నారు లు మృతి చెందిన విషాద ఘటన రంగారెడ్డి జి ల్లా, చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దామరిగిద్దలో సో మవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యు లు తెలిపిన వివరాల ప్రకారం..మండల పరిధిలోని పామెన గ్రామానికి చెందిన కావలి వెంకటేష్, జ్యోతి దంపతుల కుమార్తె తన్మయిశ్రీ (5), షా బాద్ మండలం, సీతారాంపూర్ గ్రా మానికి చెందిన మహేందర్, ఉమారాణి దంపతుల కు మార్తె అభినయశ్రీ (4) తమ మామయ్య తెలు గు రాంబాబు పెళ్లి (ఈనెల 30న) నిమిత్తం దా మరిగిద్ద గ్రామానికి వచ్చారు.ఇంటి ఎదుట ఉన్న రాంబాబు కారులో ఆ పిల్లలు మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో ఎక్కారు. అయితే, చిన్నారులు కారులో ఉన్న విషయాన్ని బంధువులు, కుటుంబ సభ్యులు గమనించలేదు. వారిద్దరూ బయట ఎక్కడో ఆడుకుంటున్నారని భావించారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో పిల్లల కోసం వెతుకుతూ కారులో చూడగా వారిద్దరూ కారులో స్పృహ తప్పి పడి ఉన్నారు. వెంటనే లాక్ తీసి కుటుంబ సభ్యులు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో ఆ పిల్లల తల్లిదండ్రుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి.

## అంబేద్కర్ జయంతి రోజున దళితుడికి ఘోర అవమానం:కెటిఆర్



హైదరాబాద్: ఏప్రిల్ 14ప్రజావినికిడి:
బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజున కామారెడ్డిలో దళితుడి బట్టలూడదీసి పోలీసులు ఈడ్చుకుపోవడం దారుణమన్నారు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి సందర్భంగా బ్యానర్ కట్టడం నేరం ఎప్పుడు అయిందో చెప్పాలని అడిగారు. బ్యానర్ కట్టిన దళితుడిపై ఇంత క్రూరంగా దాడి చేయడం ఆటవిక న్యాయమని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతీ రోజు రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ అరాచక పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ దాష్టికాలపై ఇప్పటికైనా రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ కోరుకుంటున్న మొహబ్బత్ కా దుకాణ్‌లో దళితుల పరిస్థితి ఇలానే ఉంటుందా..? అని ప్రశ్నించారు. దళితుడి బట్టలూడదీసిన సంఘటనకు సంబంధమున్న పోలీసులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. పోలీసుల దాడిలో గాయపడ్డ దళిత వ్యక్తికి పార్టీ పరంగా అండగా ఉంటామని తెలిపారు.

# ప్రతిష్ఠాత్మకంగా భారత్ సమ్మిట్

హైదరాబాద్: ఏప్రిల్ 14ప్రజావినికిడి:
అత్యంత ప్రతిష్టాత్మకంగా భారత్ సమ్మిట్ నిర్వహ ణ బాధ్యతలు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ వేదికగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తోందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర పరిశ్రమ లు, ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులతో కలిసి డిప్యూటీ సిఎం భట్టి సోమవారం ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డిలో 'భారత్ స మ్మిట్ 2025' మీడియా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ వేదికగా ఏప్రిల్ 25, 26న భారత్ సమ్మిట్ 2025 జరుగుతోందని తెలిపారు. వివిధ దేశాల నుండి 500 మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. కేంద్ర ప్రభు త్వం ఈ వేడుకకు సంబంధించిన అన్ని అ నుమతులు త్వరగా మంజూరు చేయాలని ఆయన కోరారు. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ పేరు ప్రఖ్యాతులు నలుదిశ లా విస్తరించేందుకు అద్భుత అవకాశంగా తీసుకుని తమ ప్రభుత్వం ఈ సమ్మిట్‌ను నిర్వహిస్తోందని తెలిపారు. దేశ విదేశీ ప్ర తినిధులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించి అన్ని అనుమతులు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉంచవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సమ్మిట్‌కు ఖర్గే, రాహుల్ గాంధీ హాజరవుతారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ పరిణామాలపై అధ్యయనం చేసేందుకు ఈ సమ్మిట్ ఉపయోగపడుతుందని తెలిపారు.

**నాడు పీవీని ఇబ్బందిపెట్టినట్లే నేడు మమ్మల్ని ఇబ్బందిపెట్టే కుట్ర: భట్టి విక్రమార్క**



బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణతో తమ ఉనికి ఉండదనే భయంతోనే బీఆర్ఎస్, బీజేపీ ఏకమై కాంగ్రెస్‌పై దాడి చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. సామాజిక విప్లవానికి కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందన్నారు. ఆయన మీడియాతో విడిగా మాట్లాడిన సమయంలో నాడు పీవీ నర్సింహారావు భూసంస్కరణలు తీసుకురావాలని ప్రయత్నిస్తే వాటిని నేరుగా వ్యతిరేకిస్తే ప్రజలు తిరగబడతారని భయపడి కుట్రపూరితంగా జై ఆంధ్ర ఉద్యమాన్ని తీసుకువచ్చి ప్రభుత్వాన్ని ఎలా ఇబ్బంది పెట్టారో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్, బీజేపీలు దాడి చేస్తున్నాయని ఆరోపించారు. ఈ రాష్ట్రంలోని బహుజనులంతా ఏకమై ప్రభుత్వానికి, రాహుల్ గాంధీకి అండగా ఉంటారన్నారు. తెలంగాణ అడవులపై మోదీ కామెంట్ గురించి మీడియా ప్రశ్నించగా తెలంగాణపై మోదీ ఎందుకు అలా మాట్లాడారో తెలియదని అన్నారు. తెలంగాణలో ఎక్కడా అడవులను నరకలేదు, జంతువులను చంపలేదని పేర్కొన్నారు. అడవులను పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యంమని తెలిపారు.

## శ్రీవారిని దర్శించుకున్న పవన్ సతీమణి

### కుమారుడికి ప్రాణాపాయం తప్పడంతో మొక్కులు





తిరుమల,ఏప్రిల్14ప్రజావినికిడి, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వేకువ జామున శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు ఆమెకు శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆ తర్వాత అన్నా లెజినోవా అఖిలాండం వద్దకు చేరుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అంతకుముందు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద తితిదే అధికారులు ఆమెకు స్వాగతం పలికారు. తమ కుమారుడు మార్క్ శంకర్ అగ్ని ప్రమాదానికి గురై స్వల్ప గాయాలతో బయటపడటంతో అన్నా లెజినోవా శ్రీవారి దర్శనానికి వచ్చారు. ఆదివారం సాయంత్రమే ఆమె తిరుమలకు చేరుకున్నారు. స్థానిక గాయత్రీ నిలయంలో ఆమె బస చేశారు. క్షేత్ర సంప్రదాయాన్ని పాటిస్తూ.. తొలుత ఆమె శ్రీభూవరా హస్వామి ఆలయం వద్దకు చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీపద్మావతి విచారణ కేంద్రం వద్ద ఉన్న కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించారు. అన్యమతస్థురాలు కావడంతో మొదట అతిథిగృహంలో డిక్లరేషన్‌పై సంతకం చేశారు.

# భూభారతి చట్టంతో నా జన్మధన్యం..

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..



ప్రజావినికిడి,(హైదరాబాద్):
తెలంగాణ రాష్ట్ర ప్రజల భూములకు పూర్తి భద్రత,భరోసా కల్పించే భూభారతి చట్టాన్ని ప్రజలకు అందించడంతో తన జన్మధన్యమైందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత ప్రభుత్వ దొరల హయాంలో నాలుగు గోడల మధ్య నలుగురు కలసి రూపొందించిన 2020 రెవెన్యూ చట్టం-ధరణితో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని, రెవెన్యూ వ్యవస్థ కూడా తెల్లవారు ఝూమున దొరగారి మదిలో మెదిలిన ఆలోచనలకు అనుగుణంగా పరిగెత్తలేకపోయారు. అందరి గుండెల్లో రైళ్లు పరిగెత్తించే ఈ చట్టాన్ని స్వార్థప్రయోజనాలకోసం ఉపయోగించుకోవడానికి గ్రామపరిపాలనాధికారుల వ్యవస్థను కూడా నాడు రద్దు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇతర సహచర మంత్రులు ఎంతో కృషి చేసి రూపొందించిన ఈ చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశపెడితే బి ఆర్ ఎస్ సభ్యులు ఏ విధంగా అపహాస్యం చేశారో, అడ్డుకోవడానికి ప్రయత్నించారో గమనించాలి.అయినా ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నేటితో నిలబెట్టుకున్నాం
2020 రెవెన్యూ చట్టం మూడేళ్లలో ముగిగిపోగా, నేటి 2025 భూభారతి చట్టం వందేళ్లు వర్ధిల్లుతుంది.
ఈ చట్టాన్ని సమర్ధవంతంగా ప్రజలకు అందించేందుకు గాను 4 జిల్లాల్లోని 4 మండలాలను పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేశాం.ఖమ్మం, మహబూబ్‌నగర్, ములుగు,కామారెడ్డి జిల్లాలను ఎంపికచేశాం. అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు స్వీకరించి 15 రోజుల్లో పరిష్కరిస్తారు. ఈనెల 17 నుంచి కలెక్టర్లు రాష్ట్రంలో అన్ని మండలాల్లో ఈ చట్టంపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తారు. రాష్ట్రంలో అన్నివర్గాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకొని,భేషిజాలకు పోకుండా అవసరమైన మార్పులు చేసి జూన్ 2 తేదీనాటికి సమగ్ర చట్టాన్ని ఉపయోగంలోకి తీసుకువస్తాం
మే మొదటివారంలో రాష్ట్రంలో మిగిలిన 29 జిల్లాలలో ఒక్కో మండలాన్ని ప్రయోగాత్మకంగా ఎంపిక చేసి సమస్యలను స్వీకరించి భూభారతి చట్టాన్నిపటిష్టపరుస్తాంగత ప్రభుత్వంలో జరిగిన తప్పులను సవరిస్తాం. దీనికోసం ఎమ్మార్వో స్దాయిలో అధికారుల బృందం పనిచేస్తుంది.చట్టాన్ని ప్రజల కోసం ఇందిరమ్మ ప్రభుత్వం రూపొందించినా దీనిని సమగ్రంగా ప్రజలకు అందించాల్సిన బాధ్యత అధికారులదే. పేద,దళిత,గిరిజనుల పరిస్ధితులను దృష్టిలో పెట్టుకొని వారికి ఎటువంటి అడ్డంకులు లేకుండా భూభారతిని అమలు చేయాలని అధికారులను కోరుతున్నాను.అని మంత్రి అన్నారు.

## అంబేడ్కర్ స్ఫూర్తి కోసం పోరాడుదాం

### జయంతి సందర్భంగా బాబు, లోకేశ్ నివాళి

అమరావతి,ఏప్రిల్14ప్రజావినికిడి: రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళి అర్పించారు. ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుందని అంబేద్కర్ అన్నారని స్మరించుకున్నారు. ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వంతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా , స్వాతంత్రోద్యమ వీరుడిగా... ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని గుర్తుచేసుకున్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని దేశసేవను స్మరించుకుందామని తెలిపారు. దళితాభ్యుదయానికి అందరం పునరంకితమవుదామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నానని ఏపీ విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని చెప్పారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమని కొనియాడారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని గుర్తుచేసుకున్నారు. అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారని స్మరించుకున్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టు-కుని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.

# గూస్ బంప్స్ తెప్పిస్తున్న నాని 'హిట్-3' ట్రైలర్

నేచురల్ స్టార్ నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో వస్తున్న తాజా మూవీ 'హిట్-3'. హిట్ యూనివర్స్‌లో వస్తున్న మూడో చిత్రం కావడంతో ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఇంతకుముందు వచ్చిన రెండు మూవీలు భారీ విజయాన్ని సొంతం చేసుకోవడమే ఇందుకు కారణం.

ఇక మే 1న 'హిట్-3' ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం మేకర్స్ ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. అందులో భాగంగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. వరుస హత్యలు... వాటిని పవర్‌ఫుల్ పోలీస్ అధికారి అయిన అర్జున్ సర్కార్ ఎలా




ఛేధించాడు అనే కోణంలో ఈ చిత్రం తెరకెక్కిన్నట్లు ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతోంది. ఇందులో నాని చెప్పిన డైలాగ్‌లు థియేటర్లో గూస్ బంప్స్ తెప్పించడం ఖాయంగా కనిపిస్తోంది. మొత్తంగా ట్రైలర్ అదిరిపోయింది. మూవీపై ఉన్న అంచనాలను అమాంతం పెంచేసింది. హిట్ 1, 2తో పోలిస్తే 'హిట్-3' వైల్డ్ గా ఉందనే చెప్పాలి.

ఈ చిత్రంలో నేచురల్ స్టార్ సరసన కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్నారు. మిక్కీ జే మేయర్ బాణీలు అందిస్తున్నారు. నాని సొంత నిర్మాణ సంస్థ వాల్‌పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్ పై ప్రశాంతి త్రిపురనేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ 'దండోరా'...
# వేశ్యగా బిందు మాధవి



లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న తాజా చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ మూవీ శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. ప్రస్తుతం సినిమా సెకండ్ షెడ్యూల్ చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. 25 రోజుల పాటు కంటిన్యూగా జరగనున్న ఈ షెడ్యూల్‌లో... విలక్షణ పాత్రలతో హీరోయిన్‌గా, నటిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న బిందు మాధవి భాగమయ్యారు. ఇందులో ఆమె వేశ్య పాత్రలో నటిస్తున్నారు. ఎమోషనల్ టచ్‌తో ఉంటూ ఆలోచింప చేసేలా ఆమె పాత్ర ఉంటుంది. ఇప్పటికే ఈ షెడ్యూల్‌లో వెర్సటైల్ యాక్టర్ శివాజీ పాల్గొంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు బిందు మాధవి కూడా జాయిన్ కావటం విశేషం. ఫస్ట్ బీట్ వీడియోతో అంచనాలు పెంచుకున్న దండోరా సినిమా సామాజిక స్పృహను కలిగించే అంశంతో తెరకెక్కుతోంది. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిలను ప్రేమించి పెళ్లి చేసుకున్నా, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండలు జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని దండోరా సినిమాను తెరకెక్కిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో మన పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమాను ఆవిష్కరిస్తున్నారు. విలక్షణ నటుడు శివాజీతో పాటు నవదీప్, నందు, బిందు మాధవి, రవి కృష్ణ, మణిక, అనూష, రాధ్య తదితరులు ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి మార్క్ కె.రాబిన్ సంగీతాన్ని అందిస్తున్నారు. త్వరలోనే ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలియజేశారు. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై గతంలో నిర్మించిన కలర్ ఫోటో చిత్రానికి నేషనల్ అవార్డు లభించగా.... బెదురులంక 2012 చిత్రం విశేషంగా ప్రేక్షకాదరణ పొందింది. ఇప్పుడదే ప్రొడక్షన్ హౌస్ నుంచి వస్తున్న 'దండోరా' చిత్రంపైనా భారీగా అంచనాలు నెలకొన్నాయి



# తొందర ఏం లేదు..
## నెటిజన్‌కి నిధి స్వీట్ కౌంటర్

టాలీవుడ్‌లో సవ్యసాచి, మిస్టర్ మజ్ను సినిమాలతో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ నిధి అగర్వాల్. తక్కువ సమయంలోనే ఈ అమ్మడికి ఇస్మార్ట్ శంకర్ సినిమాలో నటించే అవకాశం దక్కడంతో పాటు, సూపర్ హిట్ దక్కింది. ఇస్మార్ట్ శంకర్ సూపర్ హిట్ కావడంతో నిధి అగర్వాల్ బిజీ కావడం ఖాయం అని అంతా భావించారు. కానీ ఆ సినిమా తర్వాత ఈ అమ్మడు పెద్దగా సినిమాలు చేయలేదు. కరోనా కారణంగా కాస్త బ్రేక్ వచ్చిందని అనుకున్నా , ఆ తర్వాత కూడా ఈమె ఎక్కువ సినిమాలు చేయలేక పోయింది. అందుకు కారణం ఏంటి అంటూ చాలా మంది ఈమెను ప్రశ్నిస్తూ ఉన్నారు. ఈమధ్య కాలంలో హీరోయిన్స్ వరుస సినిమాలు చేస్తూ వస్తున్నారు.%సోషల్ మీడియాలో అదే విషయంపై కొందరు ఈమెపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. నీ తర్వాత వచ్చిన హీరోయిన్స్ చాలా మంది నీ కంటే ఎక్కువ సినిమాలు చేశారు. కానీ నువ్వు మాత్రం ఇప్పటికీ సినిమాల సంఖ్యను పెంచలేక పోతున్నావు అంటూ విమర్శిస్తున్నారు. ఇటీవల ఒక నెటిజన్ 2021లో వచ్చిన శ్రీలీల ఇప్పటికే దాదాపు 20 సినిమాలు చేసింది. కానీ ఎప్పుడో 2019లో ఇస్మార్ట్ శంకర్‌తో విజయాన్ని సొంతం చేసుకున్న నిధి అగర్వాల్ మాత్రం ఇప్పటి వరకు చేసిన సినిమాలు చాలా తక్కువ అంటూ ఫన్నీ ఈమోజీని షేర్ చేశాడు. దాంతో నిధి అగర్వాల్ స్పందించింది. ఆ ట్వీట్‌కు కౌంటర్ ఇచ్చింది.ఇస్మార్ట్ శంకర్ సినిమా తర్వాత హీరో చేసిన సినిమాలు కూడా ఎక్కువ ఏం లేవు అన్నట్లుగా చెప్పుకొచ్చింది. అంతే కాకుండా నేను 3 తమిళ సినిమాలు చేశాను. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ మూవీ హరి హర వీరమల్లు సినిమాను చేస్తున్నట్లు గా చెప్పుకొచ్చింది. సినిమాల సంఖ్య ఎక్కువ పెంచుకోవడం కంటే ఎక్కువ మంచి సినిమాలు చేయాలని ఉద్దేశంతో తాను ఉన్నట్లుగా చెప్పుకొచ్చింది. నా గురించి ఎక్కువ ఆందోళన అవసరం లేదు. తొందర పడాలని నేను అనుకోవడం లేదు. తొందర పడటం వల్ల ఫలితం తారు మారు అయ్యే అవకాశాలు ఉన్నాయి. కనుక మెల్లగానే ఎక్కువ కాలం సినిమాలు చేయాలని నేను అనుకుంటున్నాను అంటూ చెప్పుకొచ్చింది.ప్రభాస్‌తో రాజాసాబ్ సినిమాలోనూ ఈమె నటిస్తున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం చేస్తున్న రెండు సినిమాలు పెద్ద హీరోల సినిమాలు కావడంతో కచ్చితంగా ఈ అమ్మడు ముందు ముందు పెద్ద సినిమాలు మరిన్ని చేయడంతో పాటు, పలువురు పెద్ద హీరోల సినిమాలను చేసే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సోషల్ మీడియాలో ఈమెకు ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. కనుక ఈమెకు రాజాసాబ్, హరి హర వీరమల్లు సినిమాలు హిట్ అయితే వరుసగా సినిమాల్లో నటించే అవకాశాలు దక్కవచ్చు. ఆ సమయం కోసం ఈ అమ్మడు వెయిట్ చేస్తోంది. తొందర పడకుండా మెల్లగానే సినిమాలు చేస్తానంటోంది.

# ఆడిషన్ లో అది దొరకడమే గొప్ప!



నటీనటులను ఎవరైనా సరే ఓ సినిమాలోకి తీసుకోవాలంటే వారిని ఆడిషన్ చేయడం కామన్. డైరెక్టర్ రాసుకున్న పాత్రలో సదరు నటీనటులు ఎలా పెర్ఫార్మ్ చేస్తున్నారు? ఆ పాత్ర ఎవరికి అప్పచెప్తే బాగా చేయగలరు అనే విషయాలు ఆడిషన్ చేస్తేనే తెలుస్తోంది. హీరోలు, హీరోయిన్లు, కీలక నటీనటులకు కూడా చాలా సందర్భాల్లో ఆడిషన్ ఉంటుంది. ఎంతోమంది డైరెక్టర్లు ఇప్పటికీ ఆ విధానాన్నే ఫాలో అవుతూ ఉంటారు. స్టార్ హీరోలకు సైతం కొన్నిసార్లు ఆడిషన్స్ తప్పవు. ఆడిషన్ చేయడం వల్ల సదరు యాక్టర్ మీద ముందే డైరెక్టర్ కు ఓ క్లారిటీ వచ్చేస్తుంది. అయితే ఆడిషన్స్ ఇవ్వడమంటే మాటలు కాదు. అక్కడ ఎంతోమంది ఉంటారు. దానికి తోడు కొత్త వాళ్లైతే అక్కడ చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఆడిషన్ కు వెళ్లిన కొత్తవారికి అక్కడ కనీస సౌకర్యాలు కూడా ఉండవు. కూర్చోడానికి ఏమీ ఉండదు, తాగడానికి నీళ్లుండవు, ఇలా చాలానే ఇబ్బందులుంటాయి. ఇదిలా ఉంటే సంగీత్ శోభన్ రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆడిషన్స్ లో ఉండే ఇబ్బందుల్ని చెప్పాడు. తాను మ్యాడ్ సినిమాలో నటించినప్పుడు బాగా చేశావన్నారని, కానీ మ్యాడ్ స్క్వేర్ సినిమా తర్వాత తనని సడెన్ గా నెపో కిడ్ అంటున్నారని చెప్పాడు. సడెన్ గా తాను నెపో కిడ్ ఎలా అయ్యానో అర్థం కావడం లేదని, నెపో కిడ్ అయినంత మాత్రాన తానేం ఈజీగా ఇండస్ట్రీలోకి రాలేదని, తాను కూడా అందరిలానే ఆడిషన్స్ ఇచ్చానని, కాకపోతే తన తండ్రి నిర్మాత అవడం వల్ల ఆయన పేరు చెప్తే కుర్చీ వేసి, వాటర్ ఇచ్చేవారని, ఆడిషన్ లో అది దొరకడమే చాలా అదృష్టమని.. ఆడిషన్స్ అలానే జరుగుతాయని సంగీత్ శోభన్ చెప్పుకొచ్చాడు. అలా అని ఎప్పుడూ తన తండ్రి పేరుని వాడుకోలేదని, తండ్రి పేరు వాడుకున్నా చివరికి టాలెంట్ ఉంటేనే కదా అనుకుని ఎప్పుడూ ఆయన పేరుని ఉపయోగించుకోలేదని చెప్పాడు సంగీత్. తన తండ్రి నుంచి సినిమా వచ్చింది ఎప్పుడో 2006లో. కానీ ఇప్పుడు తాను హీరో గా మారితే నెపోటిజం ఎలా అవుతుందో తనకు అర్థం కావడం లేదని, ఇండస్ట్రీలోకి వచ్చినప్పుడు తన అన్నయ్య సంతోష్ శోభన్ కూడా ఎన్నో ఇబ్బందులు పడ్డాడని, అన్నతో పోలిస్తే తన కష్టం కాస్త తక్కువేనని సంగీత్ తెలిపాడు.

# హీరోయిన్ తాప్సీ గొప్ప మనసు..
## పేదలకు ప్రత్యేక సాయం



హీరోయిన్ తాప్సీ పన్ను గొప్ప మనసు చాటుకున్నారు. వేసవి కాలం కావడంతో ఎండలకు అల్లాడిపోతున్న ముంబయి మురికివాడల్లోని పేదలకు ఫ్యాన్లు, కూలర్లు ఉచితంగా అందజేశారు. హేమకుంట్ అనే ఫౌండేషన్ ఆధ్వర్యంలో తన భర్త మథియాస్ బోతో కలిసి ఆమె పేదల ఇళ్లకు వెళ్లి మరీ వాటిని పంపిణీ చేశారు. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ దాటడంతో తక్కువ ఆదాయం, మురికివాడ ప్రాంతాలలో నివసించే కుటుంబాలకు ఉపశమనం కల్పించే లక్ష్యంతో తాప్సీ ఈ చొరవ తీసుకున్నారు. శీతలీకరణ ఉపకరణాలు అందజేసి అక్కడి నివాసితులకు ఎండ తాపం నుంచి ఉపశమనం కల్పించారు.ఈ వితరణ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు తాప్సీపై ప్రశంసలు కురిపిస్తున్నారు. అందమైన నటి మాత్రమే కాదు అందమైన మనసున్న మనిషి అంటూ కొనియాడుతున్నారు.ఈ సందర్భంగా తాప్సీ మాట్లాడుతూ... "మనం ఫ్యాన్ లేదా కూలర్ వంటి ప్రాథమిక సౌకర్యాలను తేలికగా తీసుకుంటాం. కానీ, చాలా మందికి ముఖ్యంగా ఈ భరించలేని వేడిలో ఉన్న వారికి చిన్న గాలి కూడా ఒక వరంలా అనిపిస్తుంది. ఈ చొరవలో భాగం కావడం నన్ను చాలా కదిలించింది. ఇది ఇవ్వడం గురించి మాత్రమే కాదు - ఇది ప్రజలతో నిలబడటం, వారి బాధను అర్థం చేసుకోవడం. మనకు తోచిన సాయం చేసి దానిని తగ్గించడం" అని ఆమె చెప్పుకొచ్చారు.

హేమకుంట్ ఫౌండేషన్ డైరెక్టర్ హర్తీరత్ సింగ్ మాట్లాడుతూ... "ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటినప్పుడు, గాలి లేదా నీడ లేని మురికివాడ ప్రాంతాలలో ఉండటం దాదాపు అసాధ్యం అవుతుంది. రోజు గడపడానికి ఫ్యాన్ లేదా కూలర్ లేకుండా ప్రజలు మౌనంగా బాధపడుతున్నారు. అదే మమ్మల్ని ఈ వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ప్రేరేపించింది. ఇది ఇక్కడి వారికి కొంత ఓదార్పు, కొంత ఉపశమనం కలిగిస్తుంది. ఇది మానవత్వాన్ని చాటి చెబుతుంది" అని అన్నారు.

# వంద కోట్ల క్లబ్‌లో 'గుడ్ బ్యాడ్ అగ్లీ'

తమిళ స్టార్ హీరో అజిత్ కుమార్ కథానాయకుడిగా నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబడుతోంది. ఈ నెల 10న విడుదలైన ఈ సినిమా, మొదటి నాలుగు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ. 100 కోట్ల (గ్రాస్) సాధించినట్టు సమాచారం. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ కామెడీ థ్రిల్లర్ అజిత్ కుమార్ కెరీర్‌లో 63వ చిత్రం.ఈ చిత్రంలో అజిత్ మూడు విభిన్న పాత్రలలో (గుడ్, బ్యాడ్, అగ్లీ) నటించారు. తమిళనాడులో ఈ చిత్రం మంచి ఓపెనింగ్స్ రాబట్టింది. మొదటి రోజు 2,400 ప్రదర్శనలతో విడుదలై రూ. 28.5 కోట్ల వసూళ్లు సాధించింది. ఈ ఏడాది విడుదలైన తమిళ చిత్రాల్లో అత్యధిక ఓపెనింగ్ డే కలెక్షన్స్ సాధించిన చిత్రంగా రికార్డులకెక్కింది.

ఇందులోని యాక్షన్ సన్నివేశాలను అంతర్జాతీయ స్టంట్ నిపుణుల పర్యవేక్షణలో చిత్రీకరించినట్టు చిత్ర యూనిట్ తెలిపింది. త్రిష కథానాయికగా, అర్జున్ దాస్ ప్రతినాయకుడి పాత్రలో నటించారు. చిత్రం డిజిటల్ ప్రసార హక్కులను నెట్‌ఫ్లిక్స్ సంస్థ



రూ. 95 కోట్లకు కొనుగోలు చేసింది. మే నుంచి ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అయ్యే అవకాశం ఉంది. సుమారు రూ. 270-300 కోట్ల బడ్జెట్‌తో నిర్మించారు. ప్రస్తుత వసూళ్ల సరళి కొనసాగితే 2025లో విజయవంతమైన చిత్రాలలో ఒకటిగా నిలిచే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613